# ఇన్ముల్ నర్వలో అభివృద్ధికి మరో అడుగు

**10 లక్షల రూపాయలతో వివో భవనానికి స్లాబ్ పనులు**

**ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్**

కొత్తూరు, జూలై 25 (నగర నిజం):

కొత్తూరు మండలం పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మంజూరై నిర్మిస్తున్న వివో భవనానికి స్లాబ్ పనులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పనులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తమ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా చేపడుతూ, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. వివో భవనం నిర్మాణం పూర్తయితే గ్రామంలో సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఎంతో ఉపయోగపడుతుందని





పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆమె అన్నారు. గ్రామానికి అవసరమైన రహదారులు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యంతో పాటు ఇతర అభివృద్ధి పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ సిరాజ్, వార్డు సభ్యులు సభావత్ కోట్య, హైమావతి (లడ్డు చారి), పాత్లవత్ బిచ్చా, మాధవి (వై బాబు ముదిరాజ్), రియాజ్ పాషా, లావుడ్య ప్రేమ్ కుమార్, కొర్ర లక్ష్మి (మణికంఠ), మొహమ్మద్ ముఖిత్ బాయి, మంజుల, సాలి (మల్లేష్), రాజేందర్, పీఎం రవి కుమార్, సునీత (భూషణ్), కె. కుమార్, మాజీ సర్పంచ్‌లు మిట్టు నాయక్, యాదగిరి, డైరెక్టర్ కొర్ర రవి నాయక్, బాసు నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, కొర్ర హనుమంతు, సభావత్ శంకర్, సభావత్ గోపి, సభావత్ రాము, కె. రవి, లావుడ్య సోమ్లు నాయక్, లావుడ్య లాలు నాయక్, మూడావత్ నరేష్, గుడి పూజారి కుమార్ నాయక్‌తో పాటు గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు వద్ద విషాదం..

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి మృతి



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 25

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ హెచ్ఐఎల్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం చెందింది. కొత్తూరు సీఐ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం, రాజేంద్రనగర్ శాస్త్రీపురానికి చెందిన సానియా బేగం (20), పలకనుమాకు చెందిన మహమ్మద్ మునీర్‌తో కలిసి జేపీ దర్గా వెళ్లి తిరిగి వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సానియా బేగం అక్కడికక్కడే మృతి చెందగా, మహమ్మద్ మునీర్‌కు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఘటనపై కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ నర్సయ్య తెలిపారు.

# అమీన్పూర్‌లో అభివృద్ధి పనులు..

# ఓటరు జాబితా నమోదు కార్యక్రమం..









అమీన్పూర్, జూలై 25: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

అమీన్పూర్ డివిజన్‌లో శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ఎస్ఐఆర్ ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, యువ నాయకుడు తుమ్మల రుషివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీలలో రూ. 80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, యువ నాయకుడు తుమ్మల రుషివర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమీన్పూర్‌లో అభివృద్ధి చెందుతున్న కాలనీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పైప్‌లైన్ విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. ప్రతి కాలనీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం పీజేఆర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, యువ నాయకుడు తుమ్మల రుషివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు, వాలంటీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా నమోదు కోసం ఏర్పాటు చేసిన వాలంటీర్లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. యువత తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోగా, యువ నాయకుడు తుమ్మల రుషివర్ధన్ రెడ్డి కార్యక్రమాల నిర్వహణలో కార్యకర్తలు, యువతతో సమన్వయం చేస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, జగదీష్, బిజిలి రాజు, నవనీత్ జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దాసు యాదవ్, ఐలాపూర్ నర్సింగ్‌రావు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేగూరులో ఘనంగా వన మహోత్సవం

## ఇంటింటికీ మొక్కల పంపిణీ ప్రారంభించిన

## సర్పంచ్ మంకాల శ్రీశైలం



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 25

పచ్చదనం, పరిశుభ్రతతో చేగూరు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంచనపల్లి భాస్కర్, గునుగుర్తి రాజశేఖర్, నాయకులు కోమటి లక్ష్మయ్య, మంగలి మహేష్, మరికల్ సురేష్, నర్సిమ, విజయ్, శేఖర్, గ్రామ సెక్రటరీ నవీన్, కారోబార్ భీమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# చీకటే జీవితం.. అధికారులు ఎక్కడ?

**మూడు నెలలుగా అంధకారంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ**

**పేదల ప్రాణాలకు విలువ లేదా?**

**వర్షాకాలంలో పాములు, విషపురుగుల భయంతో బిక్కుబిక్కుమంటున్న మహిళలు, చిన్నారులు, వృద్ధులు -- ఫిర్యాదులపై స్పందించని విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం**

అమీన్పూర్, జూలై 25: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

అమీన్పూర్ సిఎంసి పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివసిస్తున్న పేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. గత మూడు నెలలుగా కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడం, విద్యుత్ స్తంభాలపై వైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎవరూ వచ్చి సమస్యను పరిశీలించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం చీకట్లు పడగానే ఎన్టీఆర్ నగర్ కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోతోంది. చిన్న పిల్లలు బయటకు రావాలన్నా, మహిళలు పనిమీద వెళ్లాలన్నా, వృద్ధులు నడవాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. వీధుల్లో ఎక్కడ చూసినా చీకటే కనిపిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. కాలనీలోని విద్యుత్ స్తంభాలపై వైర్లు చిందరవందరగా వేలాడుతూ ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎప్పుడు ఏ వైరు తెగిపడి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం కావడంతో నీరు నిలిచే ప్రాంతాల్లో విద్యుత్ లీకేజీ జరిగితే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చీకటి కారణంగా పాములు, తేళ్లు, విషపూరిత కీటకాలు ఇళ్ల పరిసరాల్లో సంచరిస్తున్నాయని, వాటిని గుర్తించే పరిస్థితి కూడా లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర భయాందోళనలో జీవిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళ అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వచ్చినా చేతిలో టార్చ్ లేదా మొబైల్ లైట్‌తోనే వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వారు చెబుతున్నారు. కాలనీవాసుల ఆరోపణల ప్రకారం గత మూడు నెలలుగా విద్యుత్ శాఖ కార్యాలయానికి పలుమార్లు వెళ్లి సమస్యను వివరించినప్పటికీ అధికారులు స్పందించలేదని అంటున్నారు. ఫిర్యాదులు నమోదు చేసినా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అయితే విద్యుత్ బిల్లులు ఆలస్యమైతే మాత్రం అధికారులు వెంటనే ఇంటి వద్దకు వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, మీటర్లను తొలగించడం వంటి చర్యలు తీసుకుంటారని, అదే వేగంతో ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రం ముందుకు రావడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. “బిల్లు కట్టకపోతే ఇంటి ముందు నిలబడి కరెంట్ కట్ చేసే అధికారులకు, మూడు నెలలుగా చీకటిలో మగ్గుతున్న మా కాలనీలో ఒక్కసారి వచ్చి వీధి దీపాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లు చూసే సమయం లేదా?” అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “మేము పేదలం కాబట్టే మా సమస్యలను పట్టించుకోవడం లేదా? కరెంట్ బిల్లులు మాత్రం సమయానికి చెల్లిస్తున్నాం. కానీ సేవలు మాత్రం అందడం లేదు. మా పిల్లల ప్రాణాలకు విలువ లేదా? మా వృద్ధుల భద్రత గురించి ఎవరికీ పట్టదా? మూడు నెలలుగా చెబుతున్నా ఎవరూ ఒక్కసారి కూడా వచ్చి చూడలేదు. అధికారులు స్పందించకపోతే మేము ఎవరిని ఆశ్రయించాలి?” అంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం చీకటి కారణంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని, మహిళల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారిందని చెబుతున్నారు. చిన్నారులు సాయంత్రం తర్వాత బయట ఆడుకోలేక ఇళ్లకే పరిమితమవుతున్నారని పేర్కొంటున్నారు. ప్రజల నుంచి పన్నులు, విద్యుత్ బిల్లులు వసూలు చేసే ప్రభుత్వ శాఖలు, ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నెలల తరబడి కాలయాపన చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీలో నెలకొన్న ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వీధి దీపాలను





పునరుద్ధరించడం, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే మరమ్మతు చేయడం, కాలనీవాసులకు భద్రత కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను ఇంకా నిర్లక్ష్యం చేస్తే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# పాపయ్య కుంట చెరువు, పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 25 తెలుగు జ్యోతి ప్రతినిధి





కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట సర్కిల్ ప్రగతినగర్ 276వ డివిజన్ పాపయకుంట సుందరీకరణ అభివృద్ధి పనులను, శ్రీనివాస్ నగర్ పార్క్ బాక్స్ నాల ఆభివృద్ధి పనులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతి రెడ్డి) కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు వర్షం పడితే రోడ్లపై పారే నీటితో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఈ సమస్యను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చుట్టూ 10 సంవత్సరాల పాటు తిరిగిన ఫలితం లేకపోవడంతో శ్రీనివాస్ నగర్ కాలనీవాసలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలవనప్పటికీ వారు నన్ను కలవడంతో నేను వెంటనే ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకొని వెళ్లగానే వారు వెంటనే స్పందించి పాపయ్య కుంట నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోవడానికి నీటి కాలువను మంజూరు చేయించి ఆ నీరు అంబీర్ చెరువులో చేరే విధంగా పెద్ద బాక్స్ కాలువ పనులు చేపడుతుందన్నారు. అలాగే పాపయ్య కుంట సుందరీ కరణ అభివృద్ధి పనులను మంజూరు చేయించారని అందుకు మేము మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇప్పుడు పనులు కూడా ప్రారంభమయ్యాయని త్వరలోనే ఇక్కడి మురికి నీటి సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని పనిని మేము కేవలం రెండు సంవత్సరాలలోనే పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రగతి నగర్ మంచినీటి సమస్యను కూడా పరిష్కరించడానికి తప్పనిసరిగా కృషి చేస్తానన్నారు. నాకు పదవి లేకపోయినప్పటికీ నేను ఎక్కడ ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానన్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ మాకు సమస్యను పరిష్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి అనుభవిస్తున్న సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొలన్ హనుమంత్ రెడ్డి ఎన్నికలలో చెప్పిన హామీలలో భాగంగా చెరువు సమస్యను పరిష్కరించినందుకు వారికి కాలనీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి రావూరి మల్లేశ్వరరావు, నిజాంపేట కాంగ్రెస్ అధ్యక్షుడు కోటపాటి మురళి, బండారి లేఔట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని, బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు వివిధ డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా 108 కలశాలతో శ్రీశ్రీశ్రీ మహాగణపతి పూజ







కుత్బుల్లాపూర్ జులై 27 తెలుగు జ్యోతి ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ ప్రగతి నగర్ ఎన్నారై కాలనీలో వెలిసినటువంటి శ్రీ శ్రీశ్రీ మహాగణపతి ఆలయంలో ఆలయ చైర్మన్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా 108 కళాశాలతో ఆలయ ప్రధాన పూజారి శివ కిరణ్, సూరారం సందీప్ పంతులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాటిరెడ్డి) ప్రత్యేక పూజలో పాల్గొన్నారు .ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించి స్వామివారి శేష వస్త్రం వేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మహాగణపతి ఆలయ కమిటీ సభ్యులు ,మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతసాగర్ లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.





తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక 25 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ లో ఆషాడ మాసం సందర్భంగా పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు, డప్పు చప్పుళ్ళు, శివసత్తుల విన్యాసాలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తల్లి వెళ్లి నైవేద్యాలు సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు, మహిళా సోదరిమణులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాల పండుగ నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పంటలు మంచి దిగుబడులు వచ్చి లాభాల బాటలో రైతులు ఉండాలని, ప్రజలను దీవించాలని గ్రామదేవతలను ప్రార్థించి వేడుకున్నారు.

## నల్లగొండ పట్టణ ప్రగతిలో మరో కీలక ముందడుగు

నార్కట్‌పల్లి - అద్దంకి - మేదరమెట్ల రహదారిపై మర్రిగూడ జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో నల్లగొండ పట్టణవాసులతో పాటు, ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే వేలాది మంది వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. అత్యంత రద్దీగా ఉండే మర్రిగూడ జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజలకు సురక్షితమైన అలాగే వేగవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుంది. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనడానికి ఈ ప్రాజెక్టు ఒక ప్రత్యక్ష నిదర్శనం. రవాణా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నల్లగొండ ప్రాంత ఆర్థిక మరియు వాణిజ్య వృద్ధికి ఈ నూతన ఫ్లైఓవర్ రహదారిని సుగమం చేస్తుంది. ఈ అభివృద్ధి కార్యక్రమం పట్ల ప్రాంతీయ ప్రజలు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నా

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి,

**ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలి**

**ఎంపీ వద్దిరాజు డిమాండ్**

విద్యార్థులకు బకాయిపడిన 11వేల కోట్ల రూపాయల ఫీజులను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులు,యువత ఆగ్రహావేశాలకు గురి కాకముందే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన 11వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం శనివారం కొత్తగూడెం కమ్మ సంఘం భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు,ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.నీట్ ప్రశ్నాపత్రం

## జగద్గిరిగుట్ట నూతన సీఐ సురేష్‌కు గంటా శివారెడ్డి శుభాకాంక్షలు

**ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఆకాంక్ష**

తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట :జూలై 25




కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంటా శివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా శివారెడ్డి మాట్లాడుతూ, సీఐ సురేష్ తన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణలో ఆదర్శవంతమైన పాత్ర పోషించాలని కోరారు.అలాగే న్యాయబద్ధమైన పాలనకు ప్రాధాన్యం ఇస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ, సీఐ సురేష్‌కు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపు**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, జూలై 25

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల సిబ్బందికి సమర్పించారు.శనివారం పెట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి ఎన్నికల సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమాన్ని తమ హక్కుగా, బాధ్యతగా భావించి సకాలంలో ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని కోరారు.అంతేకాకుండా ప్రతి పౌరుడు తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పొరుగువారిని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చైతన్యం కల్పించాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అర్హులైన ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోగా సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు మహేశ్వరి, రాజ్‌కుమార్, బీఎల్ఏలు వినయ్, లావణ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం..





**ప్రతి శనివారం 3 వేల మందికి అన్నదానం..**
**హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లో**
**నిర్విఘ్నంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం..**

తెలుగుజ్యోతి చందానగర్, జులై25:

సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు, పాదచారులు, అలాగే చందానగర్ గంగారం ప్రాంతంలోని వివిధ షోరూంలలో పనిచేస్తున్న కార్మికుల ఆకలి తీర్చేందుకు హోప్ ఫౌండేషన్ ప్రతి శనివారం సుమారు 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమాన్ని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం. సేవాభావంతో నిర్వహిస్తున్న అన్నదానం నిరంతరం కొనసాగుతుంది" అని తెలిపారు.అన్నదాన కార్యక్రమాన్ని పరిశుభ్రత, నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహిస్తున్న నిర్వాహకులను స్థానిక ప్రజలు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నె అపర్ణ, అన్నె సందీప్, విష్ణుమూర్తి, రవి, పీటర్, మారం ప్రసాద్, శంకర్, షర్ఫుద్దీన్, విజయ్, ప్రకాష్, దత్తు, సురేష్ తదితర హోప్ ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో సొంతింటి కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న పేద, దిగువ మధ్యతరగతి ప్రజలను మరోసారి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా స్కెచ్ వేసింది. నగర నడిబొడ్డున ఇందిరమ్మ టవర్స్ పేరుతో రూ. 40 నుంచి రూ. 60 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ. 6 లక్షలకే ఇస్తామంటూ సరికొత్త సెంటిమెంట్ రగిలిస్తోంది. రూ. 5 లక్షల సబ్సిడీ, రిజర్వేషన్ల శాతం, మీ-సేవ దరఖాస్తులు అంటూ సుదీర్ఘమైన నిబంధనల జాబితాను ప్రకటిస్తూ.. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ స్కీమ్ తెరపైకి తెచ్చారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.గతంలో కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి, లక్షలాది మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓట్ల పండగ ముగిశాక పేదలను నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన అరకొర ఇళ్లకు పరిమితం చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కేసీఆర్ ఫార్ములా ను కాస్త రూపుమార్చి అమలు చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ఉచితం అని చెప్పకుండా.. రూ. 6 లక్షల భాగస్వామ్యం పేరుతో ప్రజల నుంచి ఆశలు రేకెత్తించి, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికి ఈ దరఖాస్తుల హంగామా అని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ విక్టరీ ర్యాలీ..








ర్యాలీలో పాల్గొన్న ఏఐసీసీ సెక్రెటరీ జెట్టి కుసుమ కుమార్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి.
సంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.

తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ జులై 25.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ,రాహుల్ గాంధీ పోరాటం కారణంగా దేశ ప్రజలు, విద్యార్థులు బలోపేతం అవుతున్నారు అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామానే అందుకు ఉదాహరణ అని జగ్గారెడ్డి తెలియజేశారు.
మోదీ ఇంటి ముందు ధర్నా చేసిన తర్వాతనే ఉద్యమం ఉధృతమైంది అని జగ్గారెడ్డి అన్నారు. 12 ఏళ్ల పరి పాలనాలో మిఠాయిలు పంచుకున్నారు. కానీ బిజెపి ప్రభుత్వం వల్ల జరిగిన నీట్ పేపర్ లీక్ తప్పిదం వల్ల 14 మంది చనిపోయారు అన్నారు. దానికి పూర్తి బాధ్యత బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు. దేశంలోని విద్యార్థుల అవస్థలు చూసి రాహుల్ గాంధీ విధి పోరాటాలు మొదలుపెట్టారు అని తెలియజేశారు. ప్రధాని మోడీ దేశ ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు అన్నారు. రాహుల్ గాంధీ ఒత్తిడితోనే కేంద్రమంత్రి గద్దె దిగిపోయారు అని తెలియజేశారు. దేశంలోని వేలాదిమంది విద్యార్థులు జంతర్ మంతర్ లో ఉద్యమం చేశారు. రాహుల్ గాంధీ కొట్లాడినందుకే మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశ ప్రజలు సుఖశాంతులతో, భద్రతతో క్షేమంగా ఉండాలంటే ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలి అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ పిలుపు ఇచ్చిన మా సంగారెడ్డి ప్రజలు ఆందోళనకు సిద్ధంగా ఉంటారన్నారు. రాహుల్ గాంధీ చెబితే కార్యక్రమాలు చేయడం కాదు, రాహుల్ గాంధీ రోడ్డు మీదికి వస్తే మనం రావాల్సిందే అన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ కార్యకర్తలకు యజమాని, ఆయనకు సమస్య రానిస్తామా అని జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవరకు మన పోరాటం, మన ఆరాటం కొనసాగుతుందన్నారు. రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉంటాం. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం బిజెపికి ఒక గుణపాఠం అన్నారు. చెట్టి కుషన్ కుమార్ ఏఐసీసీ సెక్రటరీ కామెంట్స్ మాట్లాడుతూఏఐసీసీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల కంటే ఎక్కువగా జగ్గారెడ్డి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు అని కుసుంకుమార్ తెలియజేశారు.రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి రైల్ ప్రమాదం జరిగితే ఎవరూ డిమాండ్ చేయకముందే, రైల్వే మంత్రిగా రాజీనామా చేశారు అని తెలియజేశారు. మాధవరావు సింధియా, విమాన ప్రమాదం జరిగితే పౌర విమానాయ శాఖ మంత్రిగా రాజీనామా చేశారు అది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అన్నారు.

## నకిలీ కరెన్సీ రెట్టింపు పేరుతో భారీ మోసం భగ్నం



ఇద్దరు విదేశీయుల అరెస్ట్.. రూ.10 లక్షల నగదు, నకిలీ నోట్లు, రసాయనాలు స్వాధీనం

శేరిలింగంపల్లి, జూలై 25 (తెలుగు జ్యోతి):

నకిలీ కరెన్సీని ప్రత్యేక రసాయనాలతో అసలు కరెన్సీగా మార్చి రెట్టింపు చేస్తామని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు విదేశీయులను మియాపూర్ పోలీసులు, సీసీఎస్ నార్సింగి బృందం సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.10 లక్షల నగదు, నకిలీ భారతీయ కరెన్సీ, నకిలీ అమెరికన్ డాలర్ నోట్లు, రసాయనాలు, నల్ల కాగితాల కట్టలు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల 20న మియాపూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తిని నిందితులు సంప్రదించి, ప్రత్యేక రసాయనాల సహాయంతో నల్ల కాగితాలను అసలు కరెన్సీగా మార్చి భారీ లాభాలు పొందవచ్చని నమ్మించారు. ఇందుకోసం బాధితుడి నుంచి రూ.20 లక్షలు తీసుకున్నారు. అనంతరం అనుమానం వచ్చిన బాధితుడు మియాపూర్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో మాలి దేశానికి చెందిన టూరే ఎల్ హడ్జీ మహామనే అలియాస్ ఫోకా టామెన్ రోమువాల్డ్ (49), కామెరూన్ దేశానికి చెందిన లిట్చొన్యూ అడోల్ఫే అలియాస్ ఔరమ్ (62)లిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు ఇదే తరహాలో పలువురిని లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు.నిందితుల నుంచి రూ.10 లక్షల నగదు, నకిలీ రూ.500 నోట్లు, నకిలీ అమెరికన్ డాలర్లు, యాక్టివేషన్ పౌడర్, రసాయనాల సీసాలు, నల్ల కాగితాల కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. కరెన్సీని రెట్టింపు చేస్తామని, రసాయనాలతో అసలు నోట్లుగా మారుస్తామని చెప్పే మోసగాళ్లను నమ్మవద్దని సూచించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 / 112కు సమాచారం అందించాలని కోరారు.ఈ కేసును మియాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. జయరాం, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్ నాయక్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సీసీఎస్ బృందం, కేపీహెచ్‌బీ డివిజన్ ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, కూకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా ఛేదించారు.

# అమీన్‌పూర్ ప్రజల సమస్యలపై ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ఫోకస్







20కిపైగా కాలనీల్లో ఆకస్మిక పర్యటన.. మౌలిక వసతులపై అధికారులను నిలదీసిన ఎమ్మెల్సీ
ఎస్ఐఆర్‌పై అవగాహన.. ఎల్లమ్మ ఆలయంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు

అమీన్‌పూర్, జూలై 25
(తెలుగు జ్యోతి): మన్నే ప్రసాద్

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి.శనివారం ఆకస్మికంగా పర్యటించారు. అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్ల పరిధిలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట్ గ్రామాలతో పాటు సిద్ధార్థ కాలనీ, నందన హోమ్స్, బీహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీ, హరివిల్లు కాలనీ, సుజనా లక్ష్మి ఫేజ్-3, ఫేజ్-4, సూర్యోదయ కాలనీ, భ్రమరాంబిక కాలనీ, వీఆర్‌సీ హోమ్స్, దుర్గానగర్, శ్రీ కౌంటి, రెయిన్‌బో, ద్వారకానగర్ తదితర సుమారు 20 కాలనీల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విస్తృతంగా పర్యటించారు. ఉన్నతాధికారులతో కలిసి కాలనీల్లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్, పార్కులు, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్సీ, స్థానిక ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు తమ ప్రాంతాల్లో ఏళ్లుగా మౌలిక వసతుల కొరత కొనసాగుతోందని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.
ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూడా ఇప్పటికీ సరైన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, అత్యవసర పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని సూచించారు. అవసరమైతే ఈ అంశాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.దీనికి స్పందించిన అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు కాలనీల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పటేల్‌గూడ గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీతో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఎమ్మెల్సీ సూచించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు కల్పించే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కూడా కొనసాగిస్తామని చెప్పారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉండి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా పార్టీ పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, ఎమ్మార్వో వెంకటేష్, ఎంఈఓ సుధాకర్, బీజేపీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో బోనాల పండుగ నిర్వహణకు సన్నాహక సమావేశం.





ఆషాడ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించిన మాదిగలు.
మాదిగల బోనాల నిర్వహణ గురించి సమావేశమైన మాదిగ నాయకులు.

తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక 25 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో సమావేశమైన మాదిగ నాయకులు. మాదిగల బోనాల గురించి ఏర్పాట్లు చేయడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఈరోజు సుమారుగా 50 మంది, మాదిగ నాయకులు సమావేశమై చర్చించుకోవడం జరిగింది. తదుపరి సమావేశంలో సంగారెడ్డి పట్టణంలోని మాదిగ సోదర, సోదరీ మనులను, మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మాదిగ సోదర, సోదరీమణులను సమావేశం కు ఆహ్వానించి ఆషాడ మాసంలో నిర్వహించే మాదిగ బోనాల పండుగ ఏర్పాటు కొరకు చర్చించి, దుర్గమ్మ తల్లి, పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి, దేవుళ్లకు బోనాలు తీయడం, నైవేద్యాలు, పూజలు నిర్వహించడం కోసం భక్తులు మాదిగలు భారీ ఎత్తున సంగారెడ్డి పట్టణంలో మాదిగల బోనాల పండుగ ర్యాలీ ఏర్పాట్లు నిర్వహించాలని చర్చించనున్నట్లు తెలియజేశారు. తదుపరి సమావేశం సంగారెడ్డి పట్టణంలో మంగళవారం సాయంత్రం 5.30. గంటలకు సమావేశమై బోనాల పండుగ, ఏర్పాట్లను విజయవంతంగా భారీ ఎత్తున నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేద్దామన్నారు. ఈరోజు అందుబాటులో ఉన్న మాదిగ నాయకులు, సంగారెడ్డిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో సమావేశమై చర్చించుకున్నారు. తదుపరి సమావేశం కు సంగారెడ్డి పట్టణంలో ఉన్న, మాదిగ ప్రజా ప్రతినిధులను, మాజీ ప్రజా ప్రతినిధులను, వివిధ ప్రజా సంఘాలలో ఉన్న మాదిగ నాయకులను, ఆహ్వానించి మాదిగలు అధిక సంఖ్యలో వచ్చే ఏర్పాట్ల గురించి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఈరోజు నిర్ణయించినారూ, మాదిగల బోనాల పండుగ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకుందాం అన్నారు . మాదిగ సోదరా సోదరిమణులు తప్పక సమావేశానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరినారు. జై మాదిగ .. జై జై మాదిగ.. జై జాంబవ జై అరుంధతి

# గ్రామీణ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

మంత్రి సీతక్క
త్వరలో హ్యామ్ రహదారుల పనులు ప్రారంభిస్తాం
సచివాలయంలో హ్యామ్ (ఊంఓ) రోడ్ల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

పట్టణ ప్రాంత రోడ్లకు ఏమాత్రం తీసిపోని రీతిలో గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. అందుకోసమే అత్యంత ఆధునికమైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ఊంఓ) విధానాన్ని అవలంబిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో శనివారం పంచాయతీ రాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఈఎన్సీ జోగారెడ్డి, సీఈలతో కలిపి గ్రామీణ హ్యామ్ రోడ్ల నిర్మాణ పురోగతిపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడూ, ప్రతి గ్రామానికి నాణ్యమైన రోడ్డు కనెక్టివిటీ ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని వెల్లడించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హ్యామ్ మోడల్‌లో మొత్తంగా 6,703 గ్రామాల్లో 18,472 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో మొదటి విడత కింద 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ, పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. మొదటి విడుతలో 90 శాతం పనులు ప్రస్తుతం ఉన్న రహదారుల ఆదునీకరణ పనులకే ప్రధాన్యమిస్తున్నామని వెల్లడించారు. దశాబ్దాలుగా రవాణా సౌకర్యం లేని 179 గ్రామాలకు తొలిసారిగా 934 కిలోమీటర్ల మేర బిటి, సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న హ్యామ్ విధానాన్ని దేశమంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నందున మార్గదర్శకాలను అత్యంత సమగ్రంగా రూపొందించామని మంత్రి స్పష్టం చేశారు. ఆర్బీఐ అనుమతుల వచ్చే వారంలోగా పూర్తి స్థాయిలో రానున్నాయని, ఆగస్టు 15 నాటికి కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అగ్రిమెంట్లు కాగానే కాంట్రాక్టర్లు వెంటనే పనులు ప్రారంభించాలని, టెండర్లు దక్కించుకోవడంలో చూపిన ఉత్సాహం పనులు పూర్తి చేయడంలోనూ చూపాలని స్పష్టం చేశారు. పనులను సొంత బాధ్యతగా స్వీకరించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గతంలో సింగిల్ రోడ్డు ఉన్న చోట కూడా ఇప్పుడు భారీ వాహనాలు వెళ్లేలా నాణ్యతతో రోడ్లను నిర్మించాలని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా భూసమీకరణ, చెట్ల తొలగింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లకు తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలన్నారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పించాలని, అటవీ భూములు ఉన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సమస్యలను స్థానిక అధికారుల సహాయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని కాంట్రాక్టర్లకు మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## ఉద్యోగాలు ఊడుతాయంటే ఏఐ విజయం ఎవరికి కావాలి : సత్య నాదెళ్ల

కృత్రిమ మేథపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐవల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారని, మరోవైపు అదే టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలే పోతాయంటే ఏఐ విజయాన్ని ఎవరు కోరుకుంటారని ప్రశ్నించారు.

